
TGTEL/26/A5513

# వార్త దీపిక

ప్రచురణ :సంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 54 | 01 మంగళవారం సెప్టెంబర్ 2026 | వెల: 02 | పేజీలు:04

## నేపాల్ వరదలతో బెంగాల్‌కు బిగ్ వార్నింగ్.. హిమాలయాల్లో జరిగితే ఇక్కడా ముప్పే!

నేపాల్-టిబెట్ సరిహద్దులో ఇటీవల సంభవించిన భారీ వరదలు తూర్పు హిమాలయాలపై మరోసారి ఆందోళన పెంచాయి. అక్కడ జరిగిన విపత్తు బెంగాల్‌ను నేరుగా ప్రభావితం చేయక పోయినా.. హిమాలయాల్లో ఒక విపత్తు మరో భారీ ప్రమాదానికి దారి తీసే ప్రమాదాన్ని నిపుణులు గుర్తు చేస్తున్నారు.



## విజయ్ ప్రధాని అభ్యర్థిత్వం రగడ.. కాంగ్రెస్, డీఎంకే నేతల ఫైర్

- 2029లో విజయ్ ప్రధాని అభ్యర్థి అంటూ టీవీకే ప్రచారం
- దీనిపై డీఎంకేతో పాటు మిత్రపక్షం కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం
- మా పీఎం అభ్యర్థి రాహుల్ గాంధీనేనని స్పష్టం చేసిన కాంగ్రెస్

తమిళనాడులో అధికార టీవీకే (తమిళగ వెట్రి కళగం) పార్టీ, ముఖ్యమంత్రి విజయ్ ను 2029 లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాన మంత్రి అభ్యర్థిగా ప్రస్తావిస్తుండడం రాజ కీయ ప్రకంపనలు సృష్టిస్తోంది. దీనిపై డీఎ ంకేతో పాటు మిత్ర పక్షమైన కాంగ్రెస్ నాయ కులు తీవ్రంగా స్పం దిస్తూ, వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ఒకవేళ ఇదే ప్రచారం కొనసాగితే మంత్రివర్గం నుంచి వైదొలిగేందుకైనా వెనుకాడబోమని కాంగ్రెస్ హెచ్చరించడంతో ఈ వివాదం మరింత ముదిరింది.

...మిగతా 2 లో...




## రాష్ట్రపతి భద్రతాధికారి రిషభ్ సింగ్ రాజీనామా...

- వ్యక్తిగత కారణాలతోనే అంటూ ప్రచారం

న్యూఢిల్లీ,ఆగస్ట్31వార్త దీపిక న్యూస్ :

రాష్ట్రపతి 'ఎయిడ్-డి-క్యాంప్ మేజర్ రిషభ్ సింగ్ సాంబ్యాల్ అనూహ్య రాజీనామా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ద్రౌపదీ ముర్మ అధికారిక కార్యక్రమాలు, పర్యటనల్లో ఆమె పక్కన కనిపించే ఆర్మీ అధికారికి సోషల్ మీడియాలో క్రేజ్ ఉంది. తాజాగా ఆయన ముందస్తు పదవీ విరమణ చేయడం చర్చనీయాంశమైంది. 12 ఏళ్ల పాటు సైన్యంలో పని చేసిన రిషభ్ వ్యక్తిగత కారణాలతో ఆర్మీని వీడినట్లు పేర్కొన్నారు.

...మిగతా 2 లో...



## అమెరికా-కెనడా మధ్య వాణిజ్య యుద్ధం

- కెనడా దారుణమైన దుర్వినియోగదారు
- కెనడాలో ఉన్న కంపెనీలన్నీ అమెరికాకు వచ్చేయాలి
- ట్రూత్‌లో ట్రంప్ వరుస పోస్టులు

వాషింగ్టన్,ఆగస్ట్31వార్త దీపిక న్యూస్ : :

అమెరికా-కెనడా మధ్య వాణిజ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు కెనడా ప్రధాని మార్క్ కార్నీ సహా ఇతర నేతలు గట్టిగా బదులు ఇస్తుండటంతో రెండు దేశాలు సంబంధాలు దిగజారుతున్నాయి.

...మిగతా 2 లో...



## అమెరికాతో ఉద్రిక్తతలు భారత్ సాయం కోరిన ఇరాన్ అధ్యక్షుడు...

- ప్రధాని మోదీతో ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్ ప్రత్యేక భేటీ
- ఉద్రిక్తతలు తగ్గించడానికి భారత్ తన పలుకుబడిని ఉపయోగించాలని విజ్ఞప్తి
- శాంతి స్థాపనకు కృషిని ముమ్మరం చేయాలని నేతల నిర్ణయం
- కష్టకాలంలో అండగా నిలిచినందుకు భారత్‌కు ఇరాన్ ధన్యవాదాలు

"అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తున్న ఇరాన్-అమెరికా వివాదం పరిష్కారానికి భారత్ చొరవ చూపాలని ఇరాన్ నాయకత్వం అభ్యర్థించింది. కిర్గిజ్‌స్థాన్ వేదికగా జరుగుతున్న షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సోమవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ ఉద్రిక్తతలను తగ్గించేందుకు భారత్ తనకున్న దౌత్యపరమైన సంబంధాలను ఉపయోగించాలని ఆయన మోదీని కోరారు."

...మిగతా 2 లో...



## అందుబాటులోకి మూసారాంబాగ్ బ్రిడ్జ్

- ప్రారంభించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,ఆగస్ట్31వార్త దీపిక న్యూస్ :

మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ బ్రిడ్జిని రూ.52 కోట్ల వ్యయంతో 400 మీటర్ల పొడవుతో నిర్మించగా.. సోమవారం ప్రారంభోత్సవం చేశారు. మూసీ నదిలో లక్షా యాభై వేల క్యూసెక్కుల వరద వచ్చినా ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా పటిష్ఠంగా దీనిని నిర్మించారు. ఈ బ్రిడ్జితో అంబర్‌పేట, మూసారాంబాగ్ ప్రాంతాలకు ప్రయా ణాలు సులభం కానున్నాయి. ఈ కార్య క్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ ప్రభుత్వ సలహా దారు వి.హనుమంతరావు, ఎంపీలు అస దుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, శ్రీ గణేళిశ్, నవీన్ యాదవ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బ్రిడ్జి నిర్మాణంతో దిల్‌సుఖర్ నగర్ వెళ్లే ప్రయాణం సులువయ్యింది. ఇప్పటి వరకు గోల్‌నాక మీదుగా తిరిగి వెళ్లాల్సి వచ్చేది.



## తెలంగాణ కోసం కష్టపడ్డ తననే గెంటేశారు...

- శకుని పాత్ర పోషించిన వేముల ప్రశాంతరెడ్డి
- జీవితంలోల ఎవరిని క్షమించినా ప్రశాంత్‌ను క్షమించను
- కాంగ్రెస్ అధికారంలోకి రాగేనే కాంగ్రెస్‌లో చేరే ప్రయత్నం
- నాలుగేళ్లు ఇడి, సిబిఐ కేసులతో జైలులో పెట్టారు



- నిప్పలా తిరిగి వచ్చానని భావోద్వేగానికి గురి
- నిజామాబాద్ పాంచజన్య సభలో కవిత విమర్శలు

నిజామాబాద్,ఆగస్ట్31వార్త దీపిక న్యూస్ :

తెలంగాణ కోసం కష్టపడ్డ తనను అన్యాయంగా బయటకు గెంటేశారని, ఎంతో కష్టపడి పార్టీ అధికారంలోకి వచ్చేలా చేసిన సొంత పార్టీలోనే నాకు స్థానం లేకుండా పోయిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తాను ఏ తప్పూ చేయకున్నా తిహార్ జైలులో పెట్టారని అన్నారు. తండ్రిని బిడ్డను వేరుచేయడంలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిదే మొదటి పాత్ర అని ఆమె దుయ్యబట్టారు. ఆయన శకుని పాత్ర పోషించినట్లు ఆరోపించారు. నిజామాబాద్‌లో నిర్వహించిన పాంచజన్య సభలో కవిత మాట్లాడుతూ కంటతడి పెట్టారు. హరీశ్‌రావునో, సంతోష్‌రావునో క్షమిస్తానేమో గానీ.. ప్రశాంత్‌రెడ్డిని మాత్రం క్షమించను. ఆయనకు నా ఉసురు తగులుతుంది. ప్రశాంత్‌రెడ్డిని కేసీఆర్ కుమారుడిలా చూసుకుంటే.. ...మిగతా 2 లో...

## ప్రశ్నార్థకంగా ఆడబిడ్డల భద్రత

- తుక్కుగూడ ఘటనే ఇందుకు నిదర్శనం
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

వార్త దీపిక న్యూస్ : :

తెలంగాణలో ఆడబిడ్డల భద్రత ప్రశ్నార్థకంగా మారడం సిగ్గుచేటని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. తుక్కుగూడలో నర్స్ హత్య ఘటనపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిది కల్పించలేని మీకు హోం శాఖ నిర్వహించే నైతిక హక్కు ఉందా? ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి, నిందితుడికి వెంటనే శిక్ష పడేలా చేయాలి. రాష్ట్రంలో దిగజారుతున్న మహిళల భద్రతను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని ఃఖా పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అంటూ ఎక్స్‌లో హరీశ్‌రావు

## యూత్ కాంగ్రెస్ నేతల దాడి హేయం

- బిజెపి కార్యాలయం రక్షణపై పోలీసుల నిర్లక్ష్యం
- మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్

వార్త దీపిక న్యూస్ : :

హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయం వద్ద యూత్ కాంగ్రెస్ నేతలు వ్యవహరించిన తీరుపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ కార్యాలయం వద్ద ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దగ్ధం చేసి, ఆ పార్టీ కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే బంలేదా? అని ప్రశ్నల వర్షం కురిపించారు. యూత్ కాంగ్రెస్ నేతలు అరాచకం సృష్టిస్తోంటే అక్కడ పోలీసులెందుకు లేరు? అని నిలదీశారు. పోలీసుల వైఫల్యానికి మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. తమ సహనాన్ని చేతగానితనంగా భావిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. ఖబడ్దార్ కాంగ్రెస్ నేతల్లారా.... తాము తలుచుకుంటే బయట తిరగలేరని బండి సంజయ్ హెచ్చరించారు.

TGTEL/26/A5513
వార్త దీపిక

# తెలంగాణ కోసం కష్టపడ్డ తననే గెంటేశారు...

మొదటిపేజీ తరువాయి

ఆయన మా మధ్య చిచ్చుపెట్టారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిన రెండో రోజే ఆయన కాంగ్రెస్ పార్టీతో మాట్లాడారు. ఆ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. నెల రోజులు అమెరికాలో ఉండి వేం నరేందర్‌రెడ్డితో సంప్రదింపులు చేశారని ఆరోపించారు. ప్రశాంత్‌రెడ్డికి ప్రజా జీవితం లేదు. ఆయన బాల్కొండ నుంచి పారిపోవాలి. ప్రశాంత్‌రెడ్డి వైఖరి పులిని చూసి నక్క వాతపెట్టుకున్నట్లుగా ఉంది. ఆయన మంత్రి కావడానికి నేను ఎంతో ప్రయత్నం చేశా. ప్రశాంత్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి, ఆనాటి బోధన్ ఎమ్మెల్యేను గెలిపించడానికి ఎంతో కష్టపడ్డాను. అయితే వారందరూ నన్ను పరాజితురాలిని చేశారు. నేను ఏం తప్పు చేశానని తిహాడ్ జైలులో పెట్టారు? నిజామాబాద్ జిల్లా కోడలిగా ఉద్యమం చేసిన నన్ను నాలుగేళ్లు ఈడీ, సీబీఐ వేధింపులకు గురిచేశాయి. చివరకు నేను ఏ తప్పు చేయలేదని తేలింది. నన్ను ఎందుకోసం పార్టీ నుంచి బహిష్కరించారు? తెలంగాణ రక్షణ సేన.. పదవుల కోసం పెట్టిన పార్టీ కాదు. కన్నీళ్లు పెట్టుకున్నానని నేను పిరికిదాన్ని అనుకోవద్దు అని కవిత చెప్పారు. ఈ గడ్డ బిడ్డగా ఇక్కడ మిమ్ములను చూడగానే భావోద్వేగంతో కన్నీళ్లు ఆగడం లేదన్నారు. కేసీఆర్ పెద్ద కొడుకుగా ప్రశాంత్ రెడ్డి చెప్పుకుంటారని.. కానీ, మహాభారతంలో శకుని వంటి వ్యక్తి ఆయనని మండిపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తి రావాల్సిందేనని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. 'నిజామాబాద్ కోడలిగా ఇక్కడ పని చేశా. నాకు మళ్లీ ఒక అవకాశం ఇవ్వండి. మీరే నా ధైర్యం' అని కవిత అన్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే తాను ఎక్కడికైనా, ఏ పార్టీలోకైనా వెళ్లగలనని, కానీ ప్రజల కోసం పనిచేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లో ఉన్నానని చెప్పారు. ఈ సందర్భంగా తనపై నమోదైన కేసులను ప్రస్తావిస్తూ కవిత భావోద్వేగానికి గురయ్యారు. ఎన్ని కేసులు పెట్టినా నేను తప్పు చేయలేదనే చెప్పా. నన్ను తీహార్ జైలులో ఎందుకు పెట్టారు?' అని కవిత ప్రశ్నించారు. తాను కష్టాల్లో ఉన్నప్పుడు కనికరం చూపకుండా పార్టీ నుంచి వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాయితీగా ఉన్నాను కాబట్టే బాధతో కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు. తనను పిరికిదాన్ని అనుకోవద్దని హెచ్చరించారు. జైలులో ఉన్న సమయంలో తన అత్తగారు అండగా నిలిచారని కవిత గుర్తు చేసుకున్నారు. మరోవైపు, కాళేశ్వరం ప్రాజెక్టుపైనా తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు తీవ్ర విమర్శలు గుప్పించారు. ప్రాజెక్టుకు రూ.లక్ష కోట్లు ఖర్చు చేసినా నిజామాబాద్ జిల్లాలో ఒక్క ఎకరానికీ నీరు అందలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి జరిగిందని, అప్పటి ఎమ్మెల్యేల ఆస్తులు పదేళ్లలో భారీగా పెరిగాయని విమర్శించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలో చేసిందేమీ లేదని కవిత ధ్వజమెత్తారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన ప్రతిపక్షం నిద్రపోతోందని వ్యాఖ్యానించారు. నిజామాబాద్ జిల్లాలోని ఐదు స్థానాల్లో తెలంగాణ రక్షణ సేన విజయం సాధిస్తుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వస్తే ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు. రాష్ట్రానికి రూ. 2లక్షల కోట్ల ఆదాయం వస్తోందని, అందులో రూ.లక్ష కోట్లు కేటాయిస్తే ఉచిత విద్య, వైద్యం అమలు చేయవచ్చని అన్నారు. సామాజిక న్యాయం జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తమ కార్యకర్తలను బెదిరించే రోజులు పోయాయని కవిత చెప్పుకొచ్చారు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని మాజీ మంత్రి కేటీఆర్ స్నేహితుడైన కోరుట్ల ఎమ్మెల్యే కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కవిత ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పైనా విమర్శలు గుప్పించారు. మాధవనగర్ రైల్వే బ్రిడ్జిని ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. అర్వింద్ కాంగ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యలపై అధికార, ప్రతిపక్ష పార్టీలు విఫలమవుతున్నాయని అన్నారు. తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తికి ప్రజలు అవకాశం ఇవ్వాలని కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు.

## అమెరికా-కెనడా మధ్య
# వాణిజ్య యుద్ధం

మొదటిపేజీ తరువాయి

ఈ క్రమంలోనే ట్రంప్ మరోసారి ఆ దేశంపై విరుచుకుపడ్డారు. తమకు కెనడా నుంచి ఏమీ వద్దని పేర్కొన్న ఆయన తమ సుంకాలను తప్పించుకునేందుకు అక్కడి కంపెనీలన్నీ అమెరికాకు తరలివచ్చేయాలని సూచించారు. ఆ దేశం దారుణమైన దుర్వినియోగదారు అని మండిపడ్డారు. ఈ మేరకు ట్రూత్‌లో వరుస పోస్టులు పెట్టారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో నేను పోటీ చేస్తున్నానని ప్రకటించిన సమయంలోనే డెట్రాయిట్‌లోని కీలక ఫ్యాక్టరీని మూసివేయడానికి ఫోర్డ్ సిద్ధమైంది. ఎన్నికల్లో నేను ఆధిక్యంలోకి రావడంతో ఏం జరుగుతుందో చూద్దామని ఆ సంస్థ వేచి చూసింది. ఇప్పుడు నిరంతరాయంగా నడుస్తూ.. భారీగా లాభాలను ఆర్జిస్తోంది. జనరల్ మోటార్స్, ఇతర సంస్థల విషయంలో ఇలాంటి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. సుంకాల వల్లే ఇదంతా జరిగింది. మనకు కెనడియన్ కార్లు, పరికరాలు సహా ఏమీ వద్దు. కెనడాతో వాణిజ్యంలో అమెరికా ఏటా 60 బిలియన్ డాలర్లుకుపైగా నష్టపోతోంది. దశాబ్దాలుగా ఈ దోపిడీ జరుగుతోంది. ఏనాడో మననుంచి లాగేసుకున్న వ్యాపారాలన్నీ సుంకాలను తప్పించుకోవడానికి ఇప్పుడు అమెరికాకు బారులు తీరుతున్నాయి. కెనడా పట్ల కఠిన వైఖరిని అవలంబించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని ట్రంప్ విమర్శలు చేశారు. అమెరికా-కెనడా మధ్య వాణిజ్య ఒప్పందం చివరి నిమిషంలో రద్దయింది. అమెరికా ఇప్పటికే 50 శాతం సుంకాలతో విరుచుకుపడగా.. కెనడా సైతం అగ్రరాజ్యంపై తాజాగా ప్రతీకార సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. కెనడియన్ కార్లు, ట్రక్కులు, ఆటోమోటివ్ విడిభాగాలు, ఉక్కు దిగుమతులపై ట్రంప్ 50శాతం టారిఫ్‌లు విధించారు.

# నేపాల్ వరదలతో బెంగాల్‌కు బిగ్ వార్నింగ్.. హిమాలయాల్లో జరిగితే ఇక్కడా ముప్పే!

మొదటిపేజీ తరువాయి

నేపాల్–టిబెట్ సరిహద్దులో ఇటీవల సంభవించిన భారీ వరదలు తూర్పు హిమాలయాలపై మరోసారి ఆందోళన పెంచాయి. అక్కడ జరిగిన విపత్తు బెంగాల్‌ను నేరుగా ప్రభావితం చేయకపోయినా.. హిమాలయాల్లో ఒక విపత్తు మరో భారీ ప్రమాదానికి దారితీసే ప్రమాదాన్ని నిపుణులు గుర్తుచేస్తున్నారు. భూకంపం, కొండచరియలు, మంచు విరిగిపడటం, భారీ వర్షాలు, హిమ సరస్సులు అకస్మాత్తుగా ఉప్పొంగడం.. ఇవన్నీ పరస్పరం ప్రభావితం చేసుకునే అవకాశం ఉంది. ఉదాహరణకు కొండచరియలు నదిని అడ్డుకుంటే తాత్కాలిక సరస్సు ఏర్పడొచ్చు. ఆ అడ్డంకి తెగితే ఒక్కసారిగా భారీ వరద దిగువ ప్రాంతాలకు దూసుకెళ్లొచ్చు. ఇలాంటి పరిణామాలను 'క్యాస్కేడింగ్ హజార్డ్స్'గా పిలుస్తారు. డార్జిలింగ్‌కు ఎందుకు ముప్పు? డార్జిలింగ్ ప్రాంతం కూడా భౌగోళికంగా సున్నితమైన హిమాలయ వ్యవస్థలోనే ఉంది. నిటారైన కొండలు, భారీ వర్షాలు, కొండచరియలు, భూకంప ముప్పు అక్కడి ప్రమాదాలను పెంచుతున్నాయి. 2025 అక్టోబరులో కేవలం 12 గంటల్లో కొన్ని ప్రాంతాల్లో 300 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురవడంతో భారీ కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో 24 మంది మృతి చెందినట్లు 'నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్' అంచనా వేసింది. డార్జిలింగ్ సెస్మిక్ జోన్–4లో ఉంది. దీంతో భారీ భూకంపం సంభవిస్తే ప్రకంపనలతో పాటు కొండచరియలు, రాళ్లు విరిగిపడటం, నదులకు అడ్డంకులు ఏర్పడటం వంటి పరిణామాలు చోటుచేసుకోవచ్చు. సిక్కిం ఘటన ఇచ్చిన హెచ్చరిక 2023లో సౌత్ లోనాక్ సరస్సు ఉప్పొంగిన ఘటన ఈ ప్రమాదాన్ని కళ్లకు కట్టింది. భారీ నీటి ప్రవాహం తీస్తా నదిలోకి దూసుకెళ్లి వంతెనలు, రహదారులు, జలవిద్యుత్ ప్రాజెక్టులకు తీవ్ర నష్టం కలిగించింది. ఆ వరద ప్రభావం బెంగాల్ వరకు కనిపించింది. ఐసీఐఎంఓడీ ప్రకారం తూర్పు హిమాలయాల్లో హిమ సరస్సుల ఆకస్మిక ఉప్పెనల ముప్పు 2050 ప్రాంతంలో గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల మంచు, శాశ్వతంగా గడ్డకట్టిన నేలల్లో మార్పులు రావడం కొండ ప్రాంతాల స్థిరత్వాన్ని ప్రభావితం చేయొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే బెంగాల్‌కు అవసరమైనది వరదలను మాత్రమే ఎదుర్కొనే ప్రణాళిక కాదు. హిమ సరస్సులు, కొండచరియలు, భూకంపాలు, నదీ ప్రవాహాలను కలిపి ముందస్తు హెచ్చరిక వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. హిమాలయాల్లో మొదలయ్యే ప్రమాదం వందల కిలోమీటర్ల దూరంలోని ప్రాంతాలకు చేరే అవకాశం ఉన్నందున.. విపత్తు నిర్వహణ కూడా సరిహద్దులు దాటి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## రాష్ట్రపతి భద్రతాధికారి రిషభ్ సింగ్
# రాజీనామా...

మొదటిపేజీ తరువాయి

32ఏళ్ల రిషభ్ 2014లో నేషనల్ డిఫెన్స్ అకాడమీ లో చేరారు. మిలిటరీ స్టడీస్, డిఫెన్స్ మేనేజ్‌మెంట్ అభ్యసించారు. '4 పారా స్పెషల్ ఫోర్సెస్'లో పనిచేశారు. ఇందులో ప్రఖ్యాత 'బలిదాన్ బ్యాడ్జ్'ను పొందారు. 2021 గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో కెప్టెన్‌గా 'జాట్ రెజిమెంట్' దళానికి నాయకత్వం వహించారు. ఆ ఏడాది జాట్ రెజిమెంట్ ఉత్తమ మార్చింగ్ కంటింజెంట్ ట్రోఫీని గెలుచుకోవడంతో రిషభ్ సింగ్ పేరు మార్మోగింది. అనంతరం 2023లో ఆయన రాష్ట్రపతి ఏడీసీగా ఎంపికయ్యారు. అప్పటి నుంచి ఆయన కెరీర్ కీలక మలుపు తిరిగింది. రాష్ట్రపతి అధికారిక కార్యక్రమాల్లో తరచూ కన్పించడం, ప్రొటోకాల్‌ను అనుగుణంగా భద్రతా విధులను సమర్థంగా నిర్వర్తించడంతో ఆ మధ్య సామాజిక మాధ్యమాల్లో రిషభ్ వైరల్‌గా మారారు. నెటిజన్లు ఆయనకు 'నేషనల్ క్రష్' అనే ట్యాగ్‌ను కూడా ఇచ్చారు. ఇప్పుడు ఉన్నట్టుండి ఆయన పదవి నుంచి వైదొలగడం నెట్టింట చర్చకు దారితీసింది. అయితే, వ్యక్తిగత, కుటుంబపరమైన బాధ్యతల కారణంగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# సంకష్టహర చతుర్థి పూజలందుకున్న మహాగణపతి

## -అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

వార్త దీపిక న్యూస్ : :

శ్రావణ మాసంలో వచ్చిన సంకష్టహర చతుర్థి ఎంతో పవిత్రమైనది. ఈ రోజున ఉపవాసం ఉండి శ్రీ గణనాథుని పూజిస్తే సంకటాలు తొలగిపోతాయి .సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత సంకటహర చతుర్థి వస్తుంది. సంకష్ట చతుర్థి నాడు వ్రతం ఆచరించడం వల్ల జాతకంలో కుజ దోష సమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా చేసే పనులలో సంకటాలు తొలగి విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు మహా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తూ ఉంటారు. అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విగ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండాచుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పల్లి రాము ఆలయానికి వచ్చిన భక్తులకు సంకల్పాలు, అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయం లోని స్వామి వారిని అలంకరిస్తూ భక్తుల సౌకర్యార్థం అర్చకుడు పల్లి రాము అన్ని ఏర్పాట్లు చేశారు.



# యూత్ కాంగ్రెస్ నేతల దాడి హేయం

మొదటిపేజీ తరువాయి

ఈ ఘటనకు కారణమైన వారిని అరెస్ట్ చేసి చట్టం ముందు సాయంత్రంలోపు నిలబెట్టాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో యూత్ కాంగ్రెస్ నేతల చర్యకు మించి ప్రతి చర్యలు ఉంటాయని వార్నింగ్ ఇచ్చారు. బీజేవైఎం కార్యకర్తలు తలుచుకుంటే యూత్ కాంగ్రెస్ నేతలు బయట తిరగలేరని మందలించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ నాయకత్వం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ కార్యాలయాలను బీజేపీ శ్రేణులు దిగ్బంధిస్తారని హెచ్చరించారు. జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ నేతలు బీజేపీ ఆఫీస్‌పై చేసిన దాడిపై తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులకు కేంద్రమంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి ఆరా తీశారు. బీజేపీ ఆఫీస్ వద్ద ప్రధాని దిష్టిబొమ్మ దగ్దం చేసి, కార్యాలయ గేటుకు నల్ల రంగు పూస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారన్న ÷ర్ అయ్యారు. పట్టపగలు బీజేపీ ఆఫీస్‌పై దాడి చేస్తుంటే ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులను వివరణ కోరారు. తక్షణమే ఈ ఘటనకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# మంథనిలో టీ షాపుల బంద్

## -నిత్యవసర ధరల పెంపుపై నిరసన

వార్త దీపిక న్యూస్ :

చక్కెర ధరతో పాటు నిత్యవసర సరుకుల ధరలు అమాంతం పెరగడాన్ని నిరసిస్తూ సోమవారం మంథని పట్టణంలోని అన్ని టీ షాపులు స్వచ్ఛందంగా మూసివేశారు. పాల ధర, చక్కెర, టీ పొడి ధరలు భారీగా పెరగడంతో టీ షాపుల నిర్వహణ భారంగా మారిందని చాయ్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ధరల పెంపును వెంటనే నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ బంద్ కు పిలుపునిచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ బంద్ లో మంథని పట్టణంలోని ప్రముఖ టీ షాపులు సిటీ టీ ప్యాలెస్, చిరు టీ స్టాల్, లక్కీ టీ స్టాల్, ఉడిపి హోటల్ టీ స్టాల్, మొగిలి టీ స్టాల్ పలు షాపుల యజమానులందరూ పాల్గొన్నారు.




# విజయ్ ప్రధాని అభ్యర్థిత్వం రగడ.. కాంగ్రెస్, డీఎంకే నేతల ఫైర్

మొదటిపేజీ తరువాయి

ఇటీవల తిరుప్పూర్‌లో నిర్వహించిన ఒక సమావేశంలో టీవీకే సీనియర్ నేత, రెవెన్యూ శాఖ మంత్రి కే.ఏ. సెంగొట్టయన్ మాట్లాడుతూ, విజయ్ కేవలం తమిళనాడుకే పరిమితం కాదని, దేశాన్ని సమర్థవంతంగా నడిపించగల సత్తా ఉన్న నాయకుడని కొనియాడారు. ఆయన స్థాయి ఎంజీఆర్, జయలలితలను మించి ఉంటుందని ప్రశంసించారు. అంతేకాకుండా, టీవీకే అంతర్గతంగా నిర్వహించిన ఒక సర్వే ప్రకారం ప్రధాని రేసులో నరేంద్ర మోదీ, రాహుల్ గాంధీ తర్వాత విజయ్ మూడో స్థానంలో ఉన్నారని ఆ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం చేస్తున్నాయి. ఈ పరిణాలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్ లేదా ఇండియా కూటమి తరపున రాహుల్ గాంధీయే ప్రధానమంత్రి అభ్యర్థి అని ఆ పార్టీ సీనియర్ నేత మాణికం ఠాగూర్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయానికి టీవీకే మద్దతు తెలపని పక్షంలో తమిళనాడు మంత్రివర్గం నుంచి కాంగ్రెస్ వైదొలిగే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. మరోవైపు, డీఎంకే నేత భారతి ఈ వ్యాఖ్యలను ఎద్దేవా చేస్తూ, "ఊహలకు హద్దులుండవు, రేపు విజయ్ ఏకంగా ఐక్యరాజ్యసమితి చీఫ్ అవుతారని కూడా అంటారేమో" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. మరో మిత్రపక్షమైన ఎండీఎంకే సైతం ఈ వాదనను వ్యతిరేకించింది. ఇండియా కూటమికి రాహుల్ గాంధీ మాత్రమే ప్రధానమంత్రి అభ్యర్థి అని, టీవీకే నేతలు ఇటువంటి ప్రచారాలను కట్టిపెట్టాలని సూచించింది. వెరసి, '2029లో విజయ్ ప్రధాని' అనే నినాదం తమిళనాడు అధికార కూటమిలో తీవ్ర చర్చకు దారితీయడమే కాకుండా, మిత్రపక్షాల మధ్య పొడచూపిన విభేదాలను బహిర్గతం చేస్తోంది.

# భారత్ సాయం కోరిన ఇరాన్ అధ్యక్షుడు...

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా పెజెష్కియాన్ మాట్లాడుతూ.. కష్టకాలంలో తమకు అండగా నిలుస్తున్నందుకు భారత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అమెరికా దౌత్య మార్గాన్ని విడనాడి యుద్ధ మార్గాన్ని ఎంచుకుందని, ఆ దేశంలోని కొన్ని శక్తులు ఈ వివాదం ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నాయని ఆయన ఆరోపించారు. చర్చలు, పరస్పర సహకారంతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్న ఆయన, ఇతర దేశాలు యుద్ధం వైపు వెళ్లకుండా నిరోధించేందుకు భారత్ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ప్రధానమంత్రి మోదీ స్పందిస్తూ, క్లిష్ట పరిస్థితుల్లోనూ ఇరాన్‌తో భారత్ తన దృఢమైన సంబంధాలను కొనసాగించిందని గుర్తుచేశారు. పెజెష్కియాన్‌ను శాంతికాముకుడిగా అభివర్ణించిన మోదీ, శాంతి స్థాపనలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. కొందరు యుద్ధం ద్వారా లబ్ధి పొందాలని చూస్తారన్న విషయాన్ని అంగీకరిస్తూనే, శాంతిభద్రతల పరిరక్షణ కోసం చేసే ప్రయత్నాలను ముమ్మరం చేయాలని, తుదకు శాంతే విజయం సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. హర్మూజ్ జలసంధిలోని లారక్ ద్వీపంలో ఇరాన్ లాంచర్లపై అమెరికా దాడి చేయడం, దానికి ప్రతిచర్యగా జోర్డాన్‌లోని అమెరికా స్థావరంపై ఇరాన్ క్షిపణులను ప్రయోగించిన మరుసటి రోజే ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది. బాహ్య ఒత్తిళ్లు ఉన్నప్పటికీ రవాణా, సముద్రయాన రంగాల్లో భారత్‌తో సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ఇరాన్ స్పష్టం చేసింది.

TGTEL/26/A5513
వార్త దీపిక

# వేయి స్తంభాల దేవాలయంలో ఎమ్మెల్యే నాయిని దంపతుల ప్రత్యేక పూజలు

హనుమకొండ, ఆగస్టు:31, వార్త దిపీక న్యూస్

శ్రావణ బహుళ తృతీయ సోమవారం, సంకట చతుర్థి సందర్భంగా చారిత్రక వేయి స్తంభాల దేవాలయంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నీలిమ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మ ముహూర్తంలో నిర్వహించిన సుప్రభాత సేవ, మంగళవాయిద్య సేవల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు ఉద్దిష్ట గణపతికి ఆవుపాలు, పెరుగు, పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. సర్వగ్రహ దోష నివారణ, ప్రజల సుఖసంతోషాలను ఆకాంక్షిస్తూ గణనాథునికి ప్రత్యేక పూజలు, నీరాజనం, మంత్రపుష్పాలు సమర్పించారు. శివునికి ప్రీతికరమైన సోమవారం సందర్భంగా రుద్రాభిషేకం, రుద్రాధ్యాయం నిర్వహించి స్వామివారిని సేవించారు. అనంతరం ఆలయ నాట్య మండపంలో భక్తులకు స్వామివారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సంబంధిత శాఖల సహకారంతో వేయి స్తంభాల దేవాలయం దినదినాభివృద్ధి చెందుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఆలయం చుట్టూ గార్డెన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, గార్డెన్ పూర్తయితే పచ్చని చెట్ల మధ్య భక్తులు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేదతీరే అవకాశం కలుగుతుందని అన్నారు. గార్డెన్ నిర్వహణను కూడా నిరంతరం మెరుగ్గా చేపట్టాలని సూచించారు. తృతీయ సోమవారం సందర్భంగా శివభక్తులు, దాతల సహకారంతో పేద భక్తుల కోసం



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుద్ర సేవా సమితి సభ్యులు పులి రజనీకాంత్, వెంకటేశ్వర సేవా సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజం..!





## పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐలకు ఘన సన్మానం..!

సంగారెడ్డి, ఆగస్టు 31, వార్త దిపీక (న్యూస్ ప్రతినిధి):

పదవీ విరమణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డిలు ఎస్ఐలు కిష్టారెడ్డి, పవన్, రఫ్ఫిక్ లను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజమని, సర్వీస్ కాలమంతా ఎలాంటి ప్రతికూల రిమార్కులు లేకుండా సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందడం గొప్ప విషయమని అన్నారు. కిష్టారెడ్డి ఎస్ఐ 1985 సంవత్సరంలో సివిల్ పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో నియమితులై, ఉమ్మడి మెదక్ జిల్లాలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ధైర్యసాహసాలతో విధులు నిర్వహించి, సుదీర్ఘకాలం పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించి, తన సర్వీస్ కాలంలో ఎలాంటి ప్రతికూల రిమార్కులు లేకుండా అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ సబ్-ఇన్‌స్పెక్టర్ స్థాయికి ఎదగడం ఆయన నిబద్ధతకు, క్రమశిక్షణకు నిదర్శనమని అన్నారు. పవన్ ఎస్ఐ 1989 సంవత్సరంలో సివిల్ పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో నియమితులై, ఉమ్మడి మెదక్ జిల్లాలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలతో పాటు గ్రేహౌండ్స్ విభాగంలో ధైర్యసాహసాలతో విధులు నిర్వహించి, పోలీసు శాఖలో సుదీర్ఘకాలం విశిష్ట సేవలు అందించారని అన్నారు. ఎలాంటి ప్రతికూల రిమార్కులు లేకుండా అంచెలంచెలుగా పదోన్నతులు పొందుతూ సబ్-ఇన్‌స్పెక్టర్ స్థాయికి ఎదగడం ఆయన విధి నిర్వహణలోని నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు. రఫ్ఫిక్ ఎస్ఐ 1989 సంవత్సరంలో సివిల్ పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో నియమితులలై, ఉమ్మడి మెదక్ జిల్లాలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ధైర్యసాహసాలతో విధులు నిర్వహించి, సుదీర్ఘకాలం పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ అధికారి పద్మావతి, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సదా నాగరాజు, ఆర్ఐ సురేష్, పదవీ విరమణ పొందుతున్న ఎస్ఐల కుటుంబ సభ్యులు, పోలీసు అసోసియేషన్ అధ్యక్షులు జనార్ధన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ





## పోతురాజుల విన్యాసాలు... శివసత్తుల సిగాలు..!

## మహిళలు బోనాలు, అమ్మవారికి ప్రత్యేక పూజలు..!

## చిన్నారుల ఆట పాట... అంగరంగవైభవంగా బోనాల సంబరాలు..!

జహీరాబాద్, ఆగస్టు 31, వార్త దిపీక న్యూస్ :

శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా అమ్మ వారికి బోనాలు సమర్పించారు. సోమవారం మండల పరిధిలోని రాయిపల్లి (డి) గ్రామంలో శ్రీ శ్రీ పోచమ్మ తల్లికి గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, మహళలు బోనాలు సమర్పించారు. ఉదయం నుండి అభిషేకం, అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఓడిబియ్యం, నైవేద్యం, సమర్పించారు. డోలు వాయిద్యాల మద్య శివ సత్తుల సిగాలు, పోతు రాజుల విన్యాసాలు, ఆట, పాటలతో బోనాలు తీస్తూ, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. శ్రీ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి మూడవ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ ప్రజలు, భక్తులు వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ శ్రీ శ్రీ పోచమ్మ తల్లి కృపాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని, గ్రామం



సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో కళకళలాడాలని అమ్మవారిని కోరుకున్నారు. భక్తి, ఆధ్యాత్మికత, గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ వార్షికోత్సవం గ్రామ ప్రజలు, యువత, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమలో గ్రామస్థులు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ డిగ్రీ కాలేజీలో ఫుడ్ పాయిజన్‌పై అధికారుల నిర్లక్ష్యం ఎందుకు..?

## ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేయాలి..!

## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయికుమార్

మునిపల్లి, ఆగస్టు 31, వార్త దిపీక న్యూస్ :

మహిళ డిగ్రీ కాలేజీలో గత నెల రోజులుగా విద్యార్థులకు అందిస్తున్న ఆహారం ఫుడ్ పాయిజన్ పై నాణ్యత పై విద్యార్థులు ఫిర్యాదులు, చేసిన సంబంధిత అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ అన్నారు. సోమవారం కళాశాలకు వెళ్లి అక్కడి వివరాలు తెలుసుకున్నారు. ఆహారం నాణ్యతను పరిశీలించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పు కలిగే పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలి. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ ప్రిన్సిపాల్‌పై సమగ్ర విచారణ జరిపి విద్యార్థినుల ప్రధాన డిమాండ్ అయిన ప్రిన్సిపల్ ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మహిళా కాలేజీలో డిగ్రీ చదువుతున్న రోహిణి అనే అమ్మాయి ఫుడ్ పాయిజన్ తోకిందపడి గాయాలయి హాస్పిటల్ వెళ్లడం జరిగింది. అలాగే నిర్లక్ష్యానికి పాల్పడిన ఇతర అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, సురక్షితమైన వాతావరణం కల్పించాలని, అన్నారు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం వద్దు --- నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దత్తు ముదిరాజ్ బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన పై బీఆర్ఎస్ సమరభేరి

## ఈ నెల 2 నుండి 9 వరకు పాటు 6 గ్యారెంటీలపై ప్రచారం

## 420 హామీల కాంగ్రెస్ బూటకపు పాలనను నిలదీద్దాం!

## మాజీ చీఫ్ విప్ల వినయ్ భాస్కర్

హనుమకొండ, ఆగస్టు 31, వార్త దిపీక న్యూస్ :

మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కేటీ ఆర్ గారి పిలుపు మేరకు దాస్యం వినయ్ భాస్కర్ హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేసి కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలపై పోరుబాటకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చినారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ గారుమాట్లాడుతూ సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు కాంగ్రెస్ చేసిన మోసాల పై బీఆర్ఎస్ పార్టీ పోరుబాట చేపట్టాలి అని అన్నారు. వారం రోజుల పాటు వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో వినూత్న నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. 420 హామీల మోసంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని వెయ్యి రోజులైనా ఇప్పటివరకు నెరవేరని హామీల పై ప్రజలను చైతన్యవంతం చేయడమే కాకుండా కాంగ్రెస్ హామీల వైఫల్యం,అవినీతిని ఎండగట్టి విస్తృతంగా ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని నాయకులకు సూచించారు. 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి...వంద రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి తర్వాత అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వెయ్యి రోజులు నిండుతున్న సందర్భంగా ఆ పార్టీ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున కార్యాచరణకు సిద్ధమైంది. ఇందులో భాగంగా సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల పాటు సమాజంలోని అన్ని రంగాలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని ప్రజల్లోకి పెద్ద ఎత్తున వినూత్నంగా తీసుకెళ్లేందుకు సిద్ధమవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేసిన మోసాలు, ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రతి వర్గానికి చేరేలా ఈ వారం రోజుల కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఆయా వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల తాలూకు బకాయిలను మరోసారి 'బాకీ కార్డుల' రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ 1000 రోజుల్లో ప్రభుత్వం ఎన్ని రంగాల్లో వైఫల్యం చెందిందో, ఎన్ని రంగాల్లో అట్టర్‌ఫ్లాప్ పరిపాలన సాగించిందో ప్రజలకు గుర్తు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవరెడ్డి, మాజీ కార్పొరేటర్లు, మాజీ డివిజన్ ప్రెసిడెంట్లు,లీగల్ సెల్ బాధ్యులు, మహిళా డివిజన్ ప్రెసిడెంట్లు, విద్యార్థి విభాగం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



TGTEL/26/A5513 వార్త దీపిక

# సంచార జాతుల విముక్తికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..!

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, , ఆగస్టు 31, వార్త దీపిక న్యూస్ :**

వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని బి సి వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని మహాత్మా జ్యోతిరావు ఫూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బ్రిటిష్ పాలనలో క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్ కింద అనేక సంచార, అర్ధసంచార జాతులు అణచివేతకు గురయ్యాయని అధికారులు తెలిపారు. అనంతరం ఈ జాతులను ఆ చట్టం నుంచి విముక్తి చేసి డీ-నోటిఫైడ్ ట్రైబ్స్ (విముక్తి జాతులు) గా గుర్తించిన నేపథ్యంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 31న విముక్తి జాతుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.సంచార, అర్ధసంచార, విముక్తి జాతుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. విద్య, ఉపాధి, గృహ వసతి, సామాజిక భద్రత వంటి రంగాల్లో వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి పుష్ప లత, సంబంధిత శాఖల అధికారులు, వివిధ జాతుల కుల సంఘాల నాయకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పిఏసిఎస్ పాలక వర్గానికి ఎన్నికలు నిర్వహించాలి..

**సంగారెడ్డి, ఆగస్టు 31, వార్త దీపిక న్యూస్ :**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలక వర్గానికి నామినేషన్ ఎన్నికల ద్వారానే పిఏసిఎస్ పాలక వర్గానికి చైర్మన్ ను ఎన్నుకోవాలని కోరుతూ సంగారెడ్డి జిల్లా ఆదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 908 ఉన్నాయని, 1964లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ను ఏర్పాటు చేశారని వివరించారు. సహకార చట్టం 1964 సెక్షన్ 115 (డి) ప్రకారం ఎన్నికలు జరపాలని ఉన్న చట్టానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్నారని, సంగారెడ్డి జిల్లా వివిధ సంఘాల సభ్యులు, అద్యక్షులు, రైతులు జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి అనంతరం వివరించారు.



# సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ లో రామగుండం విద్యార్థుల ప్రతిభ

**వార్త దీపిక న్యూస్**

ఆదివారం హుజురాబాద్ లో డబ్ల్యు ఎఫ్ ఎస్ కె ఓ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ 20 26 బి ఎస్ ఆర్ గార్డెన్లో నిర్వహించిన కరాటే టోర్నమెంట్ కు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనగా పెద్దపల్లి జిల్లా రామగుండం కి చెందిన జపాన్ షిటోరియో కరాటే స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు కాటాస్ మరియు కుమితి విభాగాలలో బంగారు, వెండి , కాంస్య పతకాలు సాధించారు. బ్లాక్ బెల్ట్ కటాస్ విభాగంలో కీర్తి మహజి బంగారు పతకం బ్లాక్ బెల్ట్ కుమితి విభాగంలో ఎం కార్తికేయన్ బంగారు పతకం కీర్తి మహజి వెండి పతకం కలర్ బెల్ట్ కటాస్ విభాగంలో శివన్య వెండి పతకం నిహాల్ నందన్ కాంస్య పతకం పి .వీర వెండి పతకం కలర్ బెల్ట్ కుమితి విభాగంలో పి. వీర వెండి పతకం నిహాల్ నందన్ కాంస్య పతకం శివన్య బంగారు పతకం టోర్నమెంట్ లో పతకాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను మరియు కోచ్ కరాటే శ్రీనివాస్ ను జపాన్ షిటోరియో కరాటే స్కూల్ ప్రెసిడెంట్ ఎం రమేష్, సీనియర్ ఇన్స్పెక్టర్స్ ఎస్ శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పటేల్, బి పరమేష్ ,నిదిష్ కుమార్, రోహిత్ కుమార్, సంజన, శుభశ్రీ, ఎం ముక్తిశ్రీ, స్నేహ సుల్తానా, హేమలత మహా జీ ,అభిజ్ఞ, ఏ శ్రవణ్ కుమార్ స్పందన క్లబ్ సెక్రటరీ డాక్టర్ కె నరేంద్ర సోనీ ,స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ శ్రీరామ్ మరియు చిరంజీవి ఆదిత్య, వంశీకృష్ణ, గణేష్ రాజ్ మరియు తల్లిదండ్రులు



# జగ్గారెడ్డి కుమారుడి రిసెప్షన్‌కు కాంగ్రెస్ నేతల హాజరు





హైదరాబాద్తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కుమారుడు భరత్ సాయిరెడ్డి, రమేష్ పటేల్ కుమార్తె పాలక్ పటేల్ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పిసిసి అధ్యక్షుడు హన్మంత్ రావు, మంత్రి శ్రీధర్ బాబులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించిన వారు, దంపతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. వారి నూతన దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందమయంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు






# నార్లాపూర్ లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## - సైబర్ నేరాలపై అవగాహన

**వార్త దీపిక న్యూస్**

జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు, వాంకిడి పోలీస్ స్టేషన్ పరిధి లోని నార్లాపూర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులతో ఎస్సై మహేందర్ మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రత కోసం పోలీసులకు సహకరించాలని సూచించారు. అనంతరం సైబర్ నేరాల పట్ల అవగాహన, ఆన్‌లైన్ మోసాలు, ఓటీపీలు మరియు బ్యాంకు వివరాలను అపరిచితులతో పంచుకోకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు .అత్యవసర పరిస్థితుల్లో పోలీసులను సంప్రదించాల్సిన ఎమర్జెన్సీ కాంటాక్ట్ నంబర్ల గురించి వివరించారు. అలాగే సామాజిక దురాచారాలు, గుడుంబా, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలు మరియు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాల్సిన అవసరంపై అవగాహన కల్పించారు .అదేవిధంగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగా హన కల్పిస్తూ, ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్, వాహన సంబంధిత పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా పోలీసు సిబ్బంది 40 ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి, పత్రాలు లేని వాటికి ఫైన్ వేశారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గ్రామస్థులకు సూచించారు




.అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గమనిస్తే సమీప పోలీసులకు సమాచారం అందించాలని లేదా 112 కు కాల్ చేయాలని తెలిపారు.

# అభివృద్ధి పేరుతో రూ. 42 లక్షలు వృధా

## ప్రజాధనాన్ని వృధా చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ డిమాండ్

**వార్త దీపిక న్యూస్**

ఆసిఫాబాద్ జిల్లాలో ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కేటాయిస్తున్న నిధుల ను బాధ్యతాయుతంగా వినియోగించాల్సిన అధికారులు, మాణిక్ గూడాలో అభివృద్ధి పనుల పేరుతో లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం దినకర్ అన్నారు. జిల్లాలోని మాణిక్ గూడాలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో సుమారు రూ. 42 లక్షలకు పైగా ప్రజాధనం వృధా అయినట్లు వస్తున్న ఆరోపణలపై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. అభివృద్ధి పనుల పేరుతో భారీ మొత్తంలో నిధులు ఖర్చు చేసినప్పటికీ, జరిగిన పనుల నాణ్యతపై అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. మాణిక్ గూడాలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఏ ప్రాతిపదికన నిధులు మంజూరు చేశారో, ఎంత మొత్తానికి అంచనాలు రూపొందించారో, ఏ నిబంధనల ప్రకారం కాంట్రాక్టు కేటాయించారో సంబంధిత జిల్లా అధికారులు ప్రజలకు స్పష్టమైన సమాధానం చెప్పాలని దుర్గం దినకర్ డిమాండ్ చేశారు. ప్రజల సొమ్ముతో చేపట్టే అభివృద్ధి పనుల్లో పారదర్శకత తప్పనిసరి అని, మాణిక్ గూడాలో జరిగిన పనులపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సమగ్ర విచారణ అవసరమని అన్నారు. వెనుకబడిన జిల్లా లో ప్రతి రూపాయి ప్రజల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు వంటి అత్యవసర అవసరాల కోసం వినియోగించాల్సిన పరిస్థితి ఉందన్నారు. అలాంటి జిల్లాలో అభివృద్ధి పేరుతో నాసిరకం పనులు చేపట్టి, లక్షలాది రూపాయల ప్రజాధనాన్ని వృధా చేయడం ఏమాత్రం సమంజసం కాదని ఆయన విమర్శించారు. విచారణలో ఎలాంటి అవకతవకలు, నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగం లేదా నాసిరకం పనులు జరిగినట్లు తేలితే సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని దుర్గం దినకర్ కోరారు. మాణిక్ గూడాలో జరిగిన అభివృద్ధి పనులపై పూర్తి వివరాలను బయటపెట్టి, ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ అందిస్తాం

## టీయూడబ్ల్యూజే (హెచ్ 143) యూనియన్ నాయకులకు కలెక్టర్ హామీ

**వార్త దీపిక న్యూస్**

జర్నలిస్టు అక్రిడేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి వారం రోజుల్లో అక్రిడేషన్ కార్డులు అందిస్తామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ హామీ ఇచ్చారు. సోమవారం ప్రజావాణి సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్దుల్లా ఖాన్, రాష్ట్ర నాయకులు చందు నాయక్, హౌదేకార్ ఉమాశంకర్, తెలం వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు అక్రిడేషన్ కార్డుల ఆలస్యందులు చేసి అడ్డుకుంటున్నారని వారి అర్హతకు గుర్తింపు ఇస్తూ అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని కోరారు. అదేవిధంగా నల్లమల ప్రాంతంలోని మన్ననూర్, దోమలపెంట సెంటర్లలో పనిచేస్తున్న జర్నలిస్టులు అందరిలిస్టుకు పెన్షన్ వస్తుందన్న ఫిర్యాదుతో అక్రిడేషన్ కార్డును రాకుండా అడ్డుకుంటున్నారని అతను సీనియర్ ఫోటోగ్రాఫర్ గా ఉన్న ఇతనేయాలని కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ జర్నలిస్టుల సమస్యో అందరికీ అక్రిడేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం కలెక్టరేటరా చారి ,ఖానాపురం ప్రదీప్, టీజేఏ యూనియన్ నాయకులు మహమ్మద్ దస్తగిరి మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే నాగర్ కర్నూల్ జిల్లాలోదికి పైగా దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టులు అక్రిడేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్నారని వారు అన్నారు. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కు వినతి పత్రం అందించగా వారం రోజుల్లో అక్రిడేషన్ కార్డులు అందిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారని సూచించారు. వారం రోజుల్లో అక్రిడేషన్ కార్డులు జారీ చేస్తామని కలెక్టర్ ప్రకటించడం పట్ల యూనియన్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

Printed, published & Owned by erlla pavan kumar, printed at Saketh Publications, #sy. No-312, Trinetra comples Sangareddy, Telangana -502001.Editor erlla pavan kumar, Rni Regn. No.TG TEL/26/A5513.Email:pavanerla@gmail.como.offic:4-7-25b/h.balajinagar sangareddy :cell:9666466984